# మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి

**మల్కాజిగిరి కార్పొరేషన్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా**

**- రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్.**



**ఉప్పల్, జూన్ 9 (వార్త వేకువ ) :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని మల్కాజిగిరి, సైబరాబాద్, జీహెచ్ఎంసీ కార్పొరేషన్లలో వేలాది మంది కార్మికులు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్, డైలీ వేజ్ పద్ధతుల్లో పారిశుద్ధ్యం, పార్కులు, ఇంజినీరింగ్, వాటర్ వర్క్స్, స్ట్రీట్ లైటింగ్ తదితర విభాగాల్లో పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. పట్టణాల అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు సరైన గుర్తింపు, ఉద్యోగ భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మూడు కార్పొరేషన్లలో పనిచేస్తున్న కార్మికులందరికీ జీహెచ్ఎంసీ స్థాయిలో వేతనాలు చెల్లించాలని, అందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.25 లక్షల బీమా, పదవీ విరమణ చేసిన వారికి తగిన ప్రయోజనాలు కల్పించాలని కోరారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కార్యదర్శి జై చంద్రశేఖర్ మాట్లాడుతూ మల్కాజిగిరి కార్పొరేషన్‌లో కార్మికులపై జరుగుతున్న వేధింపులను నిలిపివేయాలని, మహిళా కార్మికులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ల అమలును వ్యతిరేకిస్తూ, కార్మికులందరినీ పర్మినెంట్ చేయడం, 8 గంటల పని దినం అమలు, ఆదివారాలు, పండుగ సెలవులు, డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు, బయోమెట్రిక్ హాజరు విధానంలో మార్పులు తదితర డిమాండ్లతో తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఉన్నికృష్ణ, గణేష్, వెంకన్న, జి. శ్రీనివాసులు, యాదయ్య, నర్సింగ్‌రావు, అనురాధ, నాగరాజు, రేణుక, అంజమ్మతో పాటు పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# కాప్రా తహసీల్దార్ మతీన్‌ను కలిసిన మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్

**ప్రజల రెవెన్యూ సమస్యల పరిష్కారం, ధృవీకరణ పత్రాల జారీ వేగవంతంపై వినతి**

**- అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్ష**



**కాప్రా, జూన్ 9 (వార్త వేకువ ) :** కాప్రా తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మతీన్‌ను చర్లపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్‌తో జరిగిన సమావేశంలో చర్లపల్లి, కుషాయిగూడ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలు, భూ వివాదాలు, కుల, ఆదాయ, కుటుంబ ధృవీకరణ పత్రాల జారీకి సంబంధించిన అంశాలను కార్పొరేటర్ ప్రస్తావించారు. ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు ఎలాంటి జాప్యం లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే డివిజన్ అభివృద్ధి, ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా చేరేందుకు రెవెన్యూ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో కాప్రా మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తి సహకారం అందిస్తామని తహసీల్దార్ మతీన్ హామీ ఇచ్చినట్లు సమాచారం.

# యువతీ యువకులు క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలి

**డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి**



**భద్రాద్రి జిల్లా జూన్ 9 (వార్త వేకువ ) :** పాల్వంచ పట్టణ కేంద్రంలో ని పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి,వేసవి సమ్మర్ కోచింగ్, విద్యార్థు లను ఉద్దేశించి మాట్లాడుతూ,నేటి యువతీ యువకులు, క్రీడల పట్ల ఆసక్తి, మక్కువ చూపి, శరీరానికి అవసరమైన ఆరోగ్యపరంగా, ఉండవచ్చు అని తెలుపుతూ, యువకులు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కొత్తగూడెం కార్పొరేషన్ పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని శ్రీనివాస కాలనీలోని జిల్లా క్రీడా మైదానంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి సమ్మర్ కోచింగ్ క్యాంపును మంగళవారం కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి సందర్శించారు. ఈ సందర్భంగా విమలాదేవి మాట్లాడుతూ క్రీడాకారులు కోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని, కఠోర శిక్షణతో జాతీయ స్థాయి గుర్తింపు లభించేలా సాధన చేయాలన్నారు. కోచ్ లకు సత్కారం,ఈ సందర్భంగా క్రీడాకారులకు ఉత్తమ శిక్షణ ఇస్తున్న కోచ్ లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారి పరంధామరెడ్డి, పాల్వంచ సీఐ సతీష్ కుమార్, జిల్లా అథ్లెటిక్స్ కార్యదర్శి మహేందర్, ఒలంపిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు, వెంకటేశ్వర్లు, ఆరేం ప్రశాంత్, సమ్మర్ కోచింగ్ కోచ్ లు అథ్లెటిక్స్ కోచ్ నాగేంద్ర, ఆర్చరీ కోచ్ కళ్యాణ్, టెన్నిస్ కోచ్ డేనియల్, రాంబాబు, కబీర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు -2026పై అవగాహన కార్యక్రమం





**జవహర్‌నగర్, జూన్ 9 (వార్త వేకువ ) :** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జవహర్‌నగర్‌లోని హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ మునిసిపల్ సాలిడ్ వేస్ట్ ప్రాజెక్ట్‌లో సోమవారం ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్ డబ్ల్యు ఎం) నియమాలు--2026పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మేడ్చల్ ప్రాంతీయ కార్యాలయ పర్యావరణ ఇంజనీర్ బి. రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఘన వ్యర్థాల నిర్వహణ నియమాల ప్రాముఖ్యత, అమలుకు సంబంధించి సుప్రీంకోర్టు జారీ చేసిన తాజా ఆదేశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ స్థానిక సంస్థల అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది ఘన వ్యర్థాల నిర్వహణ నియమాల సమర్థవంతమైన అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రజలు వ్యర్థాలను మూలస్థాయిలోనే వేరు చేసే విధానంపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. ఘన వ్యర్థాల నిర్వహణలో ఉత్తమ పద్ధతులు అమలు చేస్తున్న వ్యక్తులు, సంస్థలు, హోటళ్లు, కాలనీలను ప్రశంసాపత్రాలు, ప్రోత్సాహకాల ద్వారా ప్రోత్సహించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగిస్తున్న హోటళ్లకు ప్రత్యేక గుర్తింపు పత్రాలు అందించాలని అభిప్రాయపడ్డారు. అలాగే నిబంధనలను పాటించని బల్క్ వ్యర్థ ఉత్పత్తిదారులపై జరిమానాలు విధించాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణ అమలులో ఆదర్శంగా నిలిచే మోడల్ కాలనీలను గుర్తించి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రతిపాదించారు. స్వచ్ఛ ఆటో డ్రైవర్లు, రాగ్‌పికర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వ్యర్థాల నిర్వహణను మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్‌లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ ఉత్పత్తులు, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాల ప్రకారం నాలుగు రకాల రంగు-కోడెడ్ డస్ట్‌బిన్లను ప్రదర్శించారు. అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, ఫీల్డ్ సిబ్బంది, ఘన వ్యర్థాల శుద్ధి కేంద్ర ప్రతినిధులు ప్రదర్శనను ఆసక్తిగా పరిశీలించి పర్యావరణహిత ప్రత్యామ్నాయాల వినియోగం, వ్యర్థాల వర్గీకరణ విధానం గురించి అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది పాల్గొన్నారు. ఇది నేరుగా పత్రికలో ప్రచురించదగిన వార్తా కథనం రూపంలో సిద్ధం చేయబడింది.

# కొమరం భీమ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

**ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**



**భద్రాద్రి జిల్లా జూన్ 09 (వార్త వేకువ ) :** చర్ల మండలంలోని,కేశపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు,కి చర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ నాయుడు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విజయ నాయుడు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కు శాలువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేకు ఘన,స్వాగతం,తెలిపారు. అనంతరం కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, గిరిజన వీరుడు కొమరం భీమ్ సేవలను స్మరించుకున్నారు. గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన కొమరం భీమ్ ఆశయాలను ప్రతి ఒక్కరూఆదర్శంగా,తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొమరం భీమ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు.

# ప్రజలకు నీటి సమస్య రాకుండా చేతిపంపు బోర్లను మరమ్మతులు చేయించిన సర్పంచ్ మడకం మూలమ్మ





**భద్రాద్రి జిల్లా జూన్ 9 (వార్త వేకువ ) :** అశ్వాపురం మండలంలోని వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలోని మావుళ్ళవాయి గ్రామంలో మంగళవారం నాడు సర్పంచ్ మడకం మూలమ్మ, వెంకటాపురం మావుళ్ళవాయి గ్రామాలలో పర్యటించి ప్రజలకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని చేతిపంపు బోర్లు, సరిగా పనిచేయడం లేదని, నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గ్రామ ప్రజలు తెలియపరచగా, స్పందించిన వెంటనే సర్పంచ్ మడకం మూలమ్మ, సంబంధిత, చేతి పంపు, బోర్ల మెకానిక్ ని పిలిపించి స్వయంగా సర్పంచ్ దగ్గరుండి చేతి పంపు నీటి బోర్లను మరమ్మతులు చేయించి, గ్రామాల ప్రజలకు,చేతి పంపు బోర్ల, ద్వారా, నీటి సౌకర్యం,కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మూలమ్మ మాట్లాడుతూ, గ్రామాలలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు,కలగ కుండా ఉండేందుకు, గ్రామపంచాయతీ అభివృద్ధికి, ప్రజల సమస్యల పట్ల గాని అన్ని విధాలుగా, ముందుండి, గ్రామంలో అభివృద్ధి పరంగా కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చేతిపంపు బోర్ల మెకానిక్, నరసింహారావు, మావుళ్ళవాయి గ్రామ పెద్దలు, మరియు గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి

**డి సిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**



**భద్రాద్రి జిల్లా జూన్ 9 (వార్త వేకువ ) :** పాల్వంచ పట్టణ కేంద్రంలోని, వివిధ గ్రామ పంచాయతీలలో, మంగళవారం నిర్వహించిన గ్రామ సభలలో మాట్లాడుతూ, ప్రజల,భాగస్వామ్యంతోనే పట్టణాభివృద్ధి సాధ్యం అవుతుందని పాల్వంచ స్థానిక సొసైటీ, చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మంగళవారం కొత్తగూడెం కార్పొరేషన్ 9వ డివిజన్ పేటచెర్వులో జరిగిన గ్రామసభలో సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల మాట్లాడుతూ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం అనేక పథకాలను, అమలు,చేస్తుందని గ్రామా సభలు నిర్వహించి, ప్రజలకు వివరించే విధంగా సభలు ఏర్పాటు చేస్తూ తక్షణమే ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఎం ఎఫ్ బి ఎస్, ఆసరా ఫించన్లు, ఒంటరి మహిళా పథకాలను,సద్వినియోగం చేసుకోవాలన్నారు రాష్ట్ర తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అనేక అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ, ప్రభుత్వాన్ని ఆదరించాలని కొత్వాల కోరారు. అనంతరం, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల, శ్రీనివాసరావు, గ్రూపు మహిళ సంఘాలకు బతుకమ్మ చీరెలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ కార్పొరేటర్ చరపా శాంతా, వార్డు ఆఫిసర్లు సామినేని సందీప్, ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు,, రేనాటి శ్రీనివాసరావు, దారా చిరంజీవి, చరపా పాపారావు, పాకనాటి మధు, వర్స వసంత, పరిమి అచ్యుత్, ముగితి ప్రభాకర్, పలువురు అంగన్వాడీ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టీఆర్ ఎక్స్ రోడ్‌లో ప్రమాదం.. కారు ఢీకొని ఇద్దరికి గాయాలు

**తెల్లవారుజామున ప్రమాదం**

**- గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు**




**కాప్రా, జూన్ 9 (వార్త వేకువ ) :** కుషాయిగూడ పోలీస్ స్టేషన్ మీర్పేట్ హెచ్. బి కాలనీ పరిధిలోని ఎన్‌టీఆర్ ఎక్స్ రోడ్, 1వ ఫేజ్ ప్లేగ్రౌండ్ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కృష్ణానగర్, హెచ్‌బీ కాలనీకి చెందిన రాడారపు యశ్వంత్ తన స్నేహితుడు బహదూర్ ఓంప్రకాశ్‌తో కలిసి ద్విచక్ర వాహనం (టూ08ఖణ4647)పై విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్నారు. తెల్లవారు జామున ఉదయం సుమారు 1:45 గంటల సమయంలో 1వ ఫేజ్ ప్లేగ్రౌండ్ సమీపంలో యూ-టర్న్ తీసుకుంటుండగా, జెడ్‌టీఎక్స్ వైపు నుంచి హెచ్‌బీ కాలనీ వైపు వస్తున్న కారు (౧+36 4375) అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చి వారి వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ఇద్దరూ రోడ్డుపై పడిపోయి గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, క్షతగాత్రులను గాంధీ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల పరీక్షల్లో బహదూర్ ఓంప్రకాశ్‌కు తల, కుడి కాలు, కుడి చేతికి రక్తగాయాలు కాగా, యశ్వంత్‌కు కుడి చేతి చిటికెన వేలికి గాయంతో పాటు శరీరంలోని ఇతర భాగాలకు కూడా గాయాలైనట్లు వెల్లడైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కుషాయిగూడ పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో అతివేగంగా వాహనాలు నడపడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

# నిర్మాణాలపై వరుస ఫిర్యాదులు.. కాలనీ వాసుల్లో ఆందోళన

**షట్టర్ల కూల్చివేత ఘటనపై ఎమ్మార్వోను కలిసిన చక్రిపురం కాలనీ ప్రతినిధులు**



**కాప్రా, జూన్ 9 (వార్త వేకువ ) :** చక్రిపురం కాలనీలో నిర్మాణంలో ఉన్న రెండు షట్టర్లను రెవెన్యూ అధికారులు కూల్చివేయడంతో స్థానిక నివాసుల్లో ఆందోళన వ్యక్తమైంది. ఈ ఘటనపై స్పందించిన కాలనీ అధ్యక్షుడు గడ్డల పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో కాలనీ కమిటీ సభ్యులు, పెద్దలు ఎమ్మార్వో కార్యాలయాన్ని సందర్శించి తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి సోమసోని అశోక్ గౌడ్, మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, మొగలి రాఘవరెడ్డి, వినోద్ నాయిని, తన్నీరు వెంకటేష్ తదితరులు ఎమ్మార్వోతో సమావేశమై సమస్యపై చర్చించారు. సంబంధిత స్థలం ప్రభుత్వ భూమి కాదని, పట్టాదారుల కుటుంబ సభ్యుల మధ్య కొనసాగు తున్న కోర్టు వివాదానికి సంబంధించిన అంశమని అధికారులు వివరించినట్లు కాలనీ ప్రతినిధులు తెలి పారు. ఆ వివాదానికి కాలనీ ప్రజలకు ఎలాంటి సంబంధం లేదని వారు స్పష్టం చేశారు. కాలనీ లో చిన్నపాటి ఇళ్లు లేదా ఇతర నిర్మాణాలు చేపట్టినా కొందరు వ్యక్తులు వరుసగా ఫిర్యాదులు చేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కాలనీకి సంబంధించిన ఫిర్యాదులు వచ్చినప్పుడు వాటి వివరాలను కాలనీ సంఘ ప్రతినిధులకు ముందుగానే తెలియజేయాలని ఎమ్మార్వోను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి, రంజిత్ రెడ్డి, రాజేష్ నాయక్‌తో పాటు పలువురు కాలనీ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు. కాలనీలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్.



**కుత్బుల్లాపూర్ (వార్త వేకువ ) :** 130 - సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని రాజుల స్వామి నగర్, సిద్దార్థ్ నగర్, జై శ్రీరామ్ నగర్, మరాఠీ బస్తీలలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలపై బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ గారు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా రాజుల స్వామి నగర్లో భూగర్భ డ్రైనేజీ అవుట్ లెట్ సమస్య, సిద్దార్థ నగర్ లో భూగర్భ డ్రైనేజీ సమస్యతో పాటు శానిటేషన్ సమస్య, వరద నీటి సమస్య, జై శ్రీరామ్ నగర్ లో సీసీ రోడ్డు సమస్యతో పాటు నాలా సమస్యను పరిశీలించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పారిశుధ్య నిర్వహణ, భూగర్భ డ్రైనేజీ పనులలో అధికారుల నిర్లక్ష్య వైఖరి పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అనంతరం వారు మాట్లాడుతూ. గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్ ను ఎంతో అభివృద్ధి పరిచామని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని రానున్న రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుభాష్ నగర్ డివిజన్ తో పాటు అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లావణ్య, ఈఈ సుబ్రహ్మణ్యం, డీజీఎం శ్రావణి, వివిధ విభాగాల అధికారులు అలాగే స్థానిక నాయకులు మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, పోలే శ్రీకాంత్, వారాల వినోద్, రాజ్ కుమార్ ముదిరాజ్, కోల శ్రీకాంత్ ముదిరాజ్, గుబ్బల లక్ష్మీ నారాయణ, రవి, వేణు, మరాఠీ అశోక్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, స్వామి, చందు,గట్టు అశోక్, కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ని కలిసిన సామాజిక పర్యావరణ వేత్త కోల రవీందర్ ముదిరాజ్.



**కుత్బుల్లాపూర్ (వార్త వేకువ ) :** ఈ సందర్భంగా ఈతను పాఠ్యాంశంలో చేరుస్తామని ప్రకటన చేసినందుకు,మంత్రిని కర్రతో చేసిన చేప బొమ్మను ఇస్తూశాలువాతో సన్మానించడం జరిగింది, నా పోరాటం పాఠ్యాంశంలో చేర్చాలని 25 ఏళ్లుగా అన్ని ప్రభుత్వాలకు విన్నవించినాను,అతను స్పందిస్తూ ఇది తప్పనిసరిగా క్యాబినెట్ మీటింగ్ లో పెట్టి ముఖ్యమంత్రితో చర్చించి పాఠ్యఅంశంలో చేర్చే విధంగా చేస్తానని,ఆ వెంటనే సంబంధిత అధికారులకు క్రీడా శాఖ వారికి, విద్యాశాఖ వారికి,ఫోనులో మాట్లాడి ఈ ఒక సబ్జెక్టును జరగబోయే క్యాబినెట్ మీటింగ్ లో అందివ్వాలని,సంబంధిత అధికారులకు,ఆర్డర్ ఇవ్వడం జరిగింది,పాఠ్య అంశంలో చేర్చడానికిహామీ ఇస్తున్నాను మొన్ననే మా నియోజకవర్గంలోని నలుగురు పిల్లలు ఈత,రాక,సాధన అని తెలియక,చనిపోవడం జరిగింది, తమరు, రవీందర్ ముదిరాజ్ చేస్తున్నటువంటి ఈ యొక్క పోరాటాన్ని నేను పూర్తిగా అర్థం చేసుకున్నాను తమరు, సేకరిస్తున్నటువంటి ఈ యొక్క డాటాను నేను, చూసి అభినందిస్తున్నాను అని నన్ను షాలువతో సన్మానించారు,నీవద్ద ఇంకేదైనా సమాచారం, ఉంటే నాకు అందించవలసిందిగా తెలియజేయడం జరిగింది, యొక్క కార్యక్రమంలో బాచుపల్లి మాజీ కార్పొరేటర్,సర్పంచ్ ఆగం పాండు, రాబోలు,జితేందర్, రాజేష్ మొదలగువారు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు, ఒకడు మృతి



**భద్రాద్రి జిల్లా జూన్ 9 (వార్త వేకువ ) :** బూర్గంపాడు మండలంలోని సారపాక పట్టణ ప్రాంతంలో ఇరవెండి రోడ్డు నుండి సారపాక వైపు వస్తున్న మట్టి సదును చేసే డోజర్, వాహనం, ద్విచక్ర వాహనంపై ఒక శుభకార్యానికి వెళ్లి వస్తుండగా, తండ్రి కొడుకులను సారపాక చందు బజార్ లో, ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది, తండ్రి చలికాని ప్రవీణ్,(43) కుమారుడు, చలికాని గణేష్,(16) ప్రమాదం చోటుచేసుకుంది ఈ ప్రమాదంలో చలికాని ప్రవీణ్ కు తీవ్ర గాయాలు అయినవి, చెలికాని గణేష్ ను, ఆసుపత్రికి ,తరలిస్తున్న, క్రమంలో,యువకుడు మృతి చెందినట్లుగా సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

